# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY



విలేకరులు కావలెను

నమస్తే భారత్

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567-8686861338



మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 67 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు | మంగళవారం, జూన్ 03 2025 | పేజీలు : 8 | వెల : రూ. 4/-

MALKAJGIRI | VOLUME : 2 | ISSUE NO : 67 | CHIEF EDITOR : CHINNABABU | Tuesday,june,03,2025 | PAGES : 8 | RS : 4/-


## 2047 నాటికి 3 ట్రిలియన్

# ఎకానమీ లక్ష్యం

- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,జూన్2:** తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచం లోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే

వివరాలు 2లో

## తెలంగాణ అవతరణ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా, చంద్రబాబు



**న్యూఢిల్లీ,జూన్ 02:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా

## 5న కాళేశ్వరం విచారణకు

# హాజరు కాలేను

### - 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్




**హైదరాబాద్,జూన్2:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్న ట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరో వైపు, ఇవాళ తెలంగాణ భవన్‌లో

## అభివృద్ధిలో కెసిఆర్..

# అబద్దాలో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా
- ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్



**హైదరాబాద్,జూన్2:** అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు

వివరాలు 2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

### - హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్

**హైదరాబాద్,జూన్2:** బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో

వివరాలు 2లో

## హరీష్ రావును కలవాల్సిన

# అవసరం ఏముంది

- అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి
- కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం
- ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్2:** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళులర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే..



వివరాలు 2లో

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

## ఆగస్ట్ 15 నాటికి

# భూ సమస్యలు పరిష్కారం

- భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి




**జనగామ,జూన్2:** ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నా మన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వివరాలు 2లో

## ఇక్కడి అనుభవాలు గుర్తుండిపోతాయి!

- మిస్ వరల్డ్ విజేతలకు రాజ్‌భవన్‌లో తేనీటి విందు
- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,జూన్2:** హైదరాబాద్ లో నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో తేనీటి విందు ఇచ్చారు. థాయిలాండ్‌కు చెందిన మిస్ వరల్డ్-72 విజేత ఓపల్ సుచాతా చుయాంగ్‌శ్రీ, మొదటి రన్నరప్ హస్సెట్ దేరేజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మజ క్లాజ్డా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరెల్లజో అచ్చిమ్(మార్టినిక్) పాల్గొన్నారు. వీరిని గవర్నర్, సీఎంలు సన్మానించారు. గవర్నర్ మాట్లాడుతూ పోటీల సందర్భంగా ఇక్కడ జరిగిన అనుభవాలు గుర్తుండిపోతాయని అందగత్తెలను ఉద్దేశించి అన్నారు. కాగా, అంతకుముందు రాజ్‌భవన్‌లో ఆకులతో గిరిజనులు రూపొందించిన స్వాగత వేదిక వద్ద మిస్ వరల్డ్ విజేతలు ఫొటోలు దిగారు. రాజ్‌భవన్ తేనేటి విందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది. ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు-సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు-తెలుస్తోంది. హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామా లను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అన్ని మండలాల్లో -ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికా సం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చా యన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొ ద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ధి జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయా లు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబో యే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## సస్పెండ్ చేస్తే.. అందరి జాతకాలు బయటపెడ్తా..

### - బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి ఎమ్మెల్యే రాజాసింగ్ వార్నింగ్

/హైదరాబాద్,జూన్2: తనను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ మేరకు సోమవారం రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. తనకు పార్టీ నోటీసులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు ప్రచారం సాగుతున్నదని.. నోటీసులు కాదు.. కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు.



ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచి తాను బయటకు వెళ్తానని.. సొంత పార్టీ నేతలను ఆయన హెచ్చరించారు. బీజేపీలో రాష్ట్ర నాయకత్వం వర్సెస్ రాజాసింగ్ వివాదం మరింత ముదురుతున్న వేళ.. ఆయన తాజా ప్రకటన కాషాయపార్టీలో మరోసారి కలకలం రేపింది.

## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్య్ర వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దిలో కెసిఆర్.. అబద్దాలో రేవంత్ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ ఛైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్ప గించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల భేటీ- అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావే శంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభి యోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పా లన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వ రం అయిందని అంటూ ఎద్దేవా చేశారు.హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సెటైర్లు వేస్తూ - 'నాలు గు ముక్కలాటలో ఏ పార్టీ తరఫున పోటీ- చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## ఈటెల బిజెపిలో ఉన్నట్లు పార్టీ నాయకులే గుర్తించరు

### ● ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జూన్2:మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈటల రాజేందర్ ఇంటి లోపల ఈటల రాజేందర్ రెడ్డి అని.. గేటు- బయటకు రాగానే ఓబీసీ నాయకుడు అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టానని ఈటల రాజేందర్ చెబుతున్నారని గుర్తు చేశారు. కానీ ఆయన 24 గంటలు బీఆర్ఎస్ గురించే మాట్లాడుతున్నారని చెప్పారు. ఈటల రాజేందర్ బీజేపీలో ఉన్న విషయం ఆ పార్టీ నాయకులే గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కన్ఫ్యూజ్ పొలిటీ-షన్ ఈటల రాజేందర్ అని ఆయన అభివర్ణించారు. లెఫ్ట్ వింగ్‌లో ఉన్న ఈటల రాజేందర్.. పార్టీ అధ్యక్ష పదవి కోసం రైట్ వింగ్‌లోకి వెళ్లారని గుర్తు చేశారు. ఏ పదవి రాకపోవడంతో.. తమ పార్టీ నేతలపై ఈటల రాజేందర్ ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారన్నారు. తమ పార్టీ నేతలను విమర్శించ వద్దని ఈ సందర్భంగా ఈటలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి పీసీసీ అధ్యక్షుడి అయ్యారన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది.. బీఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీశ్ రావు అంటున్నారని.. కానీ తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. నాడు సోనియాగాంధీ ఈ రాష్ట్రం ఇవ్వబట్టే నేడు ఆవిర్భావ సభలు జరుగుతున్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఇంగ్లాడ్ మిస్ మ్యాగీని సీఎం రేవంత్ రెడ్డి సన్నిహిత ఎంపీ, కార్పొరేషన్ ఛైర్మన్లు ఇబ్బంది పెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు అంటు-న్నారని చెప్పారు. మీ వద్ద వీడియో ఫుటేజ్ ఉంటే బయట పెట్టండంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి మిస్ ఇంగ్లాండ్ మ్యాగీతో బీఆర్ఎస్ పార్టీ నేతలు అలా మాట్లాడించారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఆమె కుటు-ంబ సభ్యులకు అనారోగ్యం కారణంగా ఆమె ఇంగ్లాడ్ వెళ్ల వలసి వచ్చిందని చెబుతున్నారన్నారు. దేశంలోనే కేసీఆర్ త్యాగాలు చేసిన నేతగా హరీశ్ రావు అభివర్ణిస్తున్నారని చెప్పారు. దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తా అని అధికారాన్ని పదేళ్లు అనుభవించారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన మండిపడ్డారు. అధికారుల లిస్ట్.. రెడ్ బుక్‌లో నమోదు చేస్తానని హరీష్ రావు అంటు-న్నాడన్నారు. అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేయాలనే విషయంలో హరీష్ రావు రోల్ మోడల్ అని విమర్శించారు. సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టినందుకే కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి.. ఎక్కడ నుంచి అయినా సమీక్ష చేస్తారని స్పష్టం చేశారు. అవసరమైతే ములుగు అడవుల్లోనైన ఆయన సమీక్ష చేస్తారన్నారు. మళ్ళీ బిడ్డ తెలంగాణ అధికారంలోకి వస్తుందని చెబుతున్నాడు. కానీ గత పదేండ్లలో బిడ్డ తెలంగాణ గజగజ వణికి పోతుందన్నారు. అమెరికాలో నల్ల

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారని, గల్లీకీ వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె-క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్న ట్లు తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరా టం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మి దిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందు తుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమ ర్శిస్తారు. ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారం లోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం


### ● అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట,జూన్2: బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ- అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు- చేసి,

## తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులదే ప్రధాన పాత్ర మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులను ఘనంగా సన్మానించిన వై. అంజయ్య యాదవ్**



**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్ 02:**తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల పాత్ర వెలకట్టలేనిదని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియా డారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాల యంలో మలి విడత ఉద్యమకారులను ఘన ంగా సన్మానించిన అనంతరం మాట్లా డా రు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీకీ అండగా ఉంటూ ఆనాటి నుంచి రాష్ట్రాన్ని సాధించేవరకు వేలాది మంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం తమ వంతుగా కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మన ప్రాంతంలో సామాన్య ప్రజల నుంచి మేధావుల వరకు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని తమదైన పాత్రను పోషించారు. ఉద్యమంలో భాగంగా కొందరు జైలుకు వెళ్లారని, పోలీసులు కేసులు పెట్టారని, సీమాంధ్రలో బెదిరింపులకు దిగిన భయపడకుండా రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటం తీరు నేటి యువతకు ఆదర్శనీయమని గుర్తు చేశారు. సకల జనుల సహకారంతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఇందులో ఉద్యమకారులు మొదటి వరుసలో ఉంటారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,
మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నే కవిత నారాయణ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**నమస్తే భారత్,షాద్ నగర్ జూన్ 02:**రంగారెడ్డి జిల్లా కొందుర్గు చెక్కలోని కూడ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ జెండ ఎగరవేయడం జరిగింది జై తెలంగాణ జై కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్.ఎన్ జంగయ్య. ఎస్ నర్సింలు జి జంగయ్య జి నరసింహులు ఎన్ చిన్న నరసింహులు.ఎస్ యాదయ్య సి జనార్ధన్ ఎన్ నరేష్ సి అంజి మ హేష్ అంజి ఆంజనేయులు పెద్ద ఎత్తున నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఈ రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని**



**తేదీ. 02.06.2025 నమస్తే భరత్ నిర్మల్ జిల్లా:** ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పోలీస్ కార్యాలయంలో మరియు సాయుధ ధళా కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కారం జరిగింది. ఎస్పీ క్యాంప్ కార్యాలయం లో ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన తరువాత జాతీయ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసులకు, ప్రజలకు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఎంతో మంది అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుటకు పోలీస్ శాఖ పై గురుతర బాధ్యత ఉందని అందుకు పోలీస్ సిబ్బంది మరింత బాధ్యతతో పని చేయాలనీ, రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ధనిక, పేద తేడాలు లేకుండా ఒకే రకమైన సేవలు అందించాలని అందుకు ప్రతి ఒక సిబ్బంది బాధ్యతతో పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 17 మంది పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ చొరవతో సేవా పథకాలు లభించాయి. వారిలో %వీణ.నూనజు= ఖనూచీ,నజ-1942 నూూచీ ్రూ,చీ×=పూూ% ఉత్తమ సేవా పతకం కు ఎంపిక కాగా మిగిలిన 16 మందికి సేవా పతకానికి ఎంపికయ్యారు. సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి జానకి షర్మిల అభినందించారు. నిబద్ధతతో బాధ్యతలు చేపట్టే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఏవో యూనస్ అలీ, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,ఎం.క్రిష్ణ, సమ్మయ్య, ఆర్ఐ లు రామ్ నిరంజన్, శేఖర్, రామ క్రిష్ణ, ఎస్సై లు, ఆర్.ఎస్సై లు, పోలీసు సిబ్బంది,డిపిఓ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు విత్తనాలను అందజేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నమస్తేస్తు భారత్ 2/6/2025)నారాయణ పేట జిల్లా :**లిరైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే కార్యక్రమంలో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక అగ్రికల్చర్ కార్యాలయంలో రైతులకు వరి(ఆర్ ఎన్ ఆర్ 15048) మరియు కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా " వాకిటి శ్రీహరి , అనంతరం గౌరవ ఎమ్మెల్యే , మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు ప్రభుత్వం నుండి అన్నివిధాల సహాయ సహకారాలు అందేలా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఛైర్పర్సన్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్ :**నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్రఛైర్పర్సన్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొ రేషన్ గుర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాగ్వర్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల



చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీవో రామచందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమర వీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ఛైర్పర్సన్,.తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి, కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీఓ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునా దు లపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగ లలో అభివృ ద్ధి దిశగా ముందుకు సాగుతోందని రాష్ట్ర పోలీస్ హౌసిం గ్ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినో త్సవ వేడు కల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో
అన్ని వర్గాల ప్రజ లు మమే కం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సార థ్య ంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వసంతంలోకి చేరుకోవడం జరిగిందని ఐసిడిఏ పిఓ బి.రాహుల్

**తెలంగాణ తల్లి విగ్రహానికి పూజలు నిర్వహించి, జాతీయ పథకాన్ని ఎగరవేసిన పిఓ రాహుల్**

**నమస్తే భారత్: భద్రాచలం :**సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణను 29వ రాష్ట్రంగా సాధించుకొని 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వసంతంలోకి చేరుకోవడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్థూపం కు నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహం కు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి, సంప్ర దాయాలతో జీవిస్తున్న గిరిజనులు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం ,ఇంజనీరింగ్ వ్యవసాయం ,మౌలిక వసతులు సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నానని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా ఆదివాసి గిరిజన గ్రామాలలోని ప్రజలకు ఆశ్రమ పాఠశాల గురుకులాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలు గురుకుల పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పునాది నుండి విద్యాభ్యాసం మెరుగుపడటానికి నిపుణులైన ఉపాధ్యాయులతో ఉద్దీపకం వరకు బుక్స్ తయారుచేసి విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా చెప్పడం కొరకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి ప్రతి ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థికి ఉద్దీపకం అందించడం జరిగిందని అన్నారు. వేదిక మ్యాథ్స్ ద్వారా ఆంగ్లభాష నైపుణ్యం పెంపుదలకు గణితం ఆంగ్ల భాష పై నైపుణ్యాలు మెరుగుపరచడం కొరకు ఐటీడీఏ ద్వారా వేదిక్ మ్యాథ్స్ కార్యక్రమంలో రూపొందించి విద్యార్థుల సృజనాత్మక శక్తి మరియు ఆంగ్ల భాష పై ఆసక్తి పెంపొందించడం జరిగిందని అన్నారు. ఐటీడీఏ స్థాయిలో ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలు ఆశ్రమ పాఠశాలలలోని 335 మంది మెరిట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారి యొక్క ప్రతిభను వెలికితీయడం జరిగిందని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రత్యేక అధికారులను నియమించే నిరంతర పర్యవేక్షణ జరిపి వారికి అన్ని రకాల మెటీరియల్ సకాలంలో అందించి 2657 మంది పదవ తరగతి పిల్లలు పరీక్షలు రాయగా 2480 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 93.5% ఉత్తీర్ణత సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు 26 గిరిజన విద్యా సంస్థలు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు.బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా 3,5,8 తరగతిలో అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్లు ఇచ్చి దరఖాస్తు చేసుకున్న వారికి అర్హతను బట్టి లక్కీ డిప్ ద్వారా 167 మంది గిరిజన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.
విద్యుత్ విభాగము ద్వారా గ్రామీణ విద్యుత్కరణలో భాగంగా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామపంచాయతీ లో గల ఎర్ర గుంపు గ్రామంలో 11 కెవి విద్యుత్ లైన్ మార్చుటకు రూ.1,04,810 నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. అశ్వరావుపేట మండలం మోదుల గూడెం గ్రామంలో గృహ అవసరాల కొరకు విద్యుత్తు



లైను పొడిగించుటకు రూ.3,26,295 నిధులు మంజూరు అయినవి పనులు జరుగుతున్న వని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల పోడు భూములలో 100% సబ్సిడీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించుట కొరకు ఇందిరా గిరిజన సౌర వికాసం స్కీం ప్రవేశపెట్టడం జరిగినదని దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో (2,10,000) గిరిజన రైతులకు, 06 లక్షల ఎకరాలకు, 12,600 కోట్లతో, బోరు, సోలార్ మోటారు (సోలార్ ప్యానల్స్) తో సహా 100% సబ్సిడీతో జిల్లా అధికారులను నియోజక వర్గ స్థాయి అధికారులను, ఐటీడీఏ అధికారులనుమండల స్థాయి అధికారులను నియమించడం జరుగుతున్నదని, ఒక్కొక్క యూనిట్కు గరిష్టంగా రూ.6.00 లక్షలు ఇవ్వడం జరుగుతుందని, ఇందులో భాగముగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 2921 రైతులు 8046 ఎకరాలు, 2026-27 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2027-28 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2028-29 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2029-30 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాల వారిగా కేటాయించిన యూనిట్లకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో గిరిజనుల కొరకు మొత్తం (5024) ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అశ్వరావుపేట నియోజకవర్గంలో కొండ రెడ్లకు 274 ఇండ్లు, ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజనులకు 1000 ఇండ్లు, భద్రాచలం నియోజకవర్గం లో1000, పినపాక నియోజకవర్గం లో 1000, ఇల్లందు నియోజకవర్గంలో 1000, వైరా నియోజకవర్గంలో 750 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కొండ రెడ్డి గ్రామాలలో సంబంధిత పంచాయతీ సెక్రటరీల ద్వారా సర్వే చేయడం జరిగిందని మరియు ట్రైబల్ హౌసింగ్ మానిటరింగ్ యూనిట్ను ఐటిడిఏ భద్రాచలం కార్యాలయంలో నెలకొల్పడం జరిగిందని, దీని ద్వారా పనుల నాణ్యత మరియు పురోగతిని పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగము ద్వారా గ్రామపంచాయతీ భవనాలు 199 మంజూరు కాగా 3980 లక్షలతో పనులు ప్రారంభించి 53 భవనాలు పూర్తికాగా 95 పనులు పురోగతిలో ఉన్నవని, 51 పనులు ప్రారంభ దశలో ఉన్నాయని,07 గిరిజన భవనములు మంజూరు కాగా 760 లక్షలతో పనులు ప్రారంభించి ఐదు భవనాలు పూర్తి చేయడం జరిగిందని రెండు భవనాలు పురోగతిలో ఉన్నాయని అన్నారు. గురుకుల పాఠశాల భవనములు(12) మంజూరు కాగా 5520 లక్షలతో పనులు చేపట్టి ఆరు భవనాలు పూర్తి చేయడం జరిగిందని, ఐదు భవనాలు పురోగతిలో ఉన్నాయని, ఒక భవనం ప్రారంభ దశలో ఉన్నదని అన్నారు. బీటీ రోడ్ల నిర్మాణం పనులు కూడా చాలా వరకు పూర్తయ్యాయని కొన్ని గ్రామాలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. 2023-24 సంవత్సరానికి గాను ఏపిపిసి పథకం కింద (218) ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కొరకు రూ.495.70 లక్షలతో పనులు చేపట్టి ప్రారంభించడం జరిగిందని 218 పనులు పూర్తి చేయడమైనదని అన్నారు. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకి నాక్ మరియు ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని, నాక్ ద్వారా మిషన్ కోర్సు నందు 37 మందికి మరియు ఆర్ సి టి ద్వారా క్యూట్ ప్రొడక్ట్ మేకింగ్ లో 20 మందికి, అకౌంటింగ్లో 27 మందికి, డైరీ ఫార్మింగ్ లో 23 మందికి, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లో 16 మందికి, సెల్ఫోన్ రిపేర్ మరియు సర్వీస్ లో 8 మంది యువతకి వైటిసి శిక్షణ కేంద్రం భద్రాచలం నందు ఆర్సిటీ ఖమ్మం ద్వారా ఉమెన్ టైలరింగ్ లో 33 మంది మరియు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం వారిచే హనీ బీ కీపింగ్ 21 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, భద్రాచలం యువత శిక్షణ కేంద్రంలో మూడు జాబ్ మేళాలు నిర్వహించి 34 మంది యువతకు హైదరాబాద్ ప్రైవేట్ కంపెనీలలో 10000 నుండి 15వేల రూపాయల వేతనంతో నేరుగా ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు అసిస్టెంట్ తో ఐటిడిఏ గ్రాంట్ ద్వారా ఐఐటి, ఐఐఐటి నలుగురు విద్యార్థులకు 2,18,000 రూపాయల విలువ గల నాలుగు లాప్టాప్ లు , నీట్ చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు, సెంట్రల్ యూనివర్సిటీలలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సు మరియు పిజి కోర్స్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు లక్ష రూపాయలు, ఐదు సంవత్సరాల లా కోర్స్ చదువుతున్న విద్యార్థికి 30,000 రూపాయలు, ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి 30 వేల రూపాయలు, మెడిసిన్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులకు 3,50,000 రూపాయలు, యూరప్ మరియు సౌత్ ఆఫ్రికా దేశాలలో అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొందుటకు గాను ప్రయాణ ఖర్చులకు మోడం వంశీకు లక్ష రూపాయలు, ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మణుగూరులో చదువుతున్న 60 గిరిజన బాలుర విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయుటకు గాను రెండు లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు.
గిరిజన మ్యూజియం:-2010 సంవత్సరంలో కోయ, నాయక్ పోడ్, లంబాడా మరియు కొండ రెడ్డిలకు చెందిన గిరిజన సంస్కృతిని ప్రదర్శించడానికి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణమునందు గిరిజన మ్యూజియం స్థాపించబడిందని, గిరిజన మ్యూజియమును మరింత బలోపేతం చేయడానికి, ముఖ్యంగా విద్యార్థుల సందర్శకుల నుండి పెరుగుతున్న ఆదరణ, సందర్శనల నిమిత్తం ప్రసిద్ధ శ్రీ సీతారామ స్వామి వారి ఆలయానికి సమీపంలో ఉండడం వల్ల అధిక సంఖ్యలో సందర్శనకు అవకాశం ఉన్నందున వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినదని, గిరిజన సాంస్కృతిక మరియు జీవనశైలిని వారి ఆచార వ్యవహారాలను మ్యూజియం నందు ఏర్పాటుచేసిన గ్యాలరీలను తిలకించి, గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారని, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు మంత్రి పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని శాసనసభ్యులు ఈ గిరిజన మ్యూజియంలో సందర్శించడం జరిగినదని అన్నారు. గిరిజన మ్యూజియమును మరింత బలోపేతం చేయడానికి మోట న్యూఢిల్లీ వారికి తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ వారు రూ.1.00 కోటి మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగినదని, గత నెల 30వ తేదీ రోజున తాజ్ బంజారా హోటల్, హైదరాబాదు నందు జరిగిన సమావేశంలో మోట న్యూఢిల్లీ అధికారులు గిరిజన మ్యూజియం నందు చేపట్టిన అభివృద్ధిని మరియు ప్రజల ఆదరణను చూసి ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ భద్రాచలం వారిని ప్రశంసిస్తూ, రూ.1.00 ఒక కోటి మంజూరు చేయడానికి అంగీకరించినారని అన్నారు.
గిరిజన మ్యూజియం నందు ఏర్పాటుచేసిన అభివృద్ధి పనుల వివరములు.
1) సాంప్రదాయ వెదురు ఇల్లు -2, 2)మట్టి ఇల్లు-01,3) మంచే (సెలబ్రేషన్ పాయింట్), 4) సెల్ఫీ పాయింట్లు-2,5) పిల్లల బోటింగ్ పాయింట్, 6) బాక్స్ క్రికెట్, 7) పిల్లల ఆట స్థలం, 8) విలువిద్య, 9) ఇసుక వాలీబాల్, 10) బ్యాట్మెంటన్ కోర్టు, 11) గిరిజన సంస్కృతి చిత్రాలు.
గిరిజన సహకార సంస్థ ద్వారా భద్రాచలం నందు గిరిజన సహకార సంస్థ ఐదు సొసైటీలు కలవని, భద్రాచలం, పాల్వంచ, ఇల్లందు, దమ్మపేట మరియు మణుగూరు.
డివిజన్ పరిధిలో 113 డిఆర్ డిపోలు 36 సబ్ డిపోలు, పసుపు కారం శుద్ధి కర్మాగారం మరియు పెట్రోల్ బంకులు 7 ద్వారా గిరిజన కార్డు హోల్డర్లకు గిరిజన సంక్షేమ వసతి గృహాలకు నిత్య అవసర వస్తువుల సరఫరా జరుగుతున్నదని, శుద్ధి చేయబడిన పసుపు మరియు కారంపొడి భద్రాచలం, ఊట్నూరు, ఎటునాగారం మరియు మన్ననూరు డివిజన్ పరిధిలో సొసైటీలకు 24.43 లక్షలు సరఫరా చేయడం జరిగినదని అన్నారు.
ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 12వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించే అవకాశం కలిగినందుకు ఎంతో



సాంప్రదాయాలను సందర్శకులను కూడా ఆకర్షించే విధముగా మ్యూజియం అభివృద్ధి చేయడం జరిగినదని, దీనికిగాను రూ 50.00 లక్షల ఖర్చు చేయడం జరిగినదని, ప్రస్తుతం ప్రతిరోజు 900 నుండి 1000 లోపు సందర్శకులు సందర్శిస్తున్నారని అన్నారు.
గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గౌరవ వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా గిరిజన మ్యూజియంను 7.5 .2025న మన ప్రారంభం చేయడం జరిగినదని, ప్రారంభించిన రోజు నుండి నేటి వరకు సందర్శకులు తండోపతండాలుగా వచ్చి గిరిజన మ్యూజియం సందర్శించి ఆదివాసీల అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ ఓ భాస్కరన్, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్ ,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏవో సున్నం రాంబాబు, డిటి ఎల్ టి ఆర్ మనిధర్, ఏ సి ఎం ఓ రమేష్, ఏటిడిఓ అశోక్ కుమార్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 2
Issue No : 67
Tuesday,june,03,2025
మంగళవారం,
జూన్ 03, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


## శ్రీ రాగా స్కూల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని మేధరబస్తిలో ఉన్న శ్రీ రాగా స్కూల్‌లో సోమ వారంతెలంగాణా ఆవిర్భావ దినోత్స వాన్ని జాతీయోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్ హాజరయ్యారు. గౌరవ అతిథు లుగా రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్, ఆర్.ఎస్.ఎస్ సభ్యుడు, సమాజ సేవకులు సీ.హెచ్.నాగభూషణం, స్కూల్ సిబ్బంది రాంబాబు, సర్వేశ్వరరావు, సురేష్ కుమార్, బాలాజీ, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ వరప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో వీరులు ప్రాణత్యాగాలు చేసిన సంగతిని గుర్తుచేస్తూ విద్యార్థుల పాత్రను విశేషంగా ప్రశంసించారు. స్కూల్ డైరెక్టర్ కవిత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న చారిత్రక అంశాలను వివరంగా తెలియజేశారు. అనంతరం నాగభూషణం, సర్వేశ్వరరావు తెలంగాణా ఉద్యమ నేపథ్యంపై ఉపన్యాసాలు ఇచ్చారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## వేడుకల్లో సత్తా చాటిన బొమ్మనపల్లి విద్యార్థులు

**వెరీ గుడ్ అనీ మంత్రి తుమ్మల ప్రసంశలు**



**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను వివరిస్తూ బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల విద్యార్థులు మరో సారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో ఇచ్చిన సంస్కృతిక ప్రదర్శన అందరినీ ఆకటుకుంది. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్త గూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, జిల్లా విద్యశాఖ అధికారుల నుంచి ప్రసంశలు అందుకున్నారు. రిటైరయ్యాక కూడా వేసవి సెలవు రోజుల్లో విద్యార్థులను సన్నద్ధం చేసి ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో దాగి వున్న కళా నైపుణ్యంను చాటి చెప్పడంలో పిఎస్ హెచ్‌ఎం జ్యోతి రాణి కీలక పాత్ర పోషించారు. మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ వెరీ గుడ్ ఫెర్ఫార్మెన్స్ అనీ కితాబు ఇచ్చారు. ప్రదర్శన తర్వాత విద్యార్థులకు టీచర్ లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా ప్రశంస పత్రాలు మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ఫ్లాక్ లీడర్ జ్యోతి రాణి, ఇన్చార్జి హెచ్‌ఎం జరపల పద్మ, నీరజా శారోన్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** మాజీ శాసనసభ్యులు, బి ఆర్ యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ. యస్. రాజేందర్ రెడ్డి ఈ రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తాలో బి. ఆర్. ఎస్. పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన వారిని, ఆత్మ బలిదానాలు చేసిన వారికి సంతాపం తెలిపి ఉద్యమకారులకు గుర్తుచేసుకొని జెండా ఆవిష్కరణలో పాల్గొని తదుపరి నారాయణపేట జిల్లా కేంద్రం 14వార్డుకు చెందిన బి.ఆర్.యస్.పార్టీ కార్యకర్త కీ.శే. యం. కృష్ణ ఇటీవల ప్రమాదశాత్తు మరణించినందున వారికి పార్టీ తరపున రూ.2.00లక్షల భీమా చెక్కును వారి భార్యా మంజులకు అందజేసిన గౌరవ మాజీ శాసనసభ్యులు, బి ఆర్ యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ. యస్. రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెఈఈ అడ్వాన్సుడ్ పరీక్షల్లో మెరిసిన భద్రాచలం 'గిరిబిడ్డలు

- **అత్యున్నత ర్యాంకులు కైవసంలి**
- **పిల్లలను అభినందించిన ప్రిన్సిపాల్ పద్మావతి**



**నమస్తే భారత్: భద్రాచలం :**జేఈఈ అడ్వాన్సుడ్ పరీక్షా ఫలితాల్లో భద్రాచలం గిరిజన గురుకుల సి ఓ ఈ గిరి బిడ్డలు అద్వితీయమైన ప్రతిభ చాటి ఉన్నత ర్యాంకులు సాధించారు. కళాశాలలో ఎంపీసీ గ్రూప్ చదివిన భూక్య దివ్య ఎస్.టి ర్యాంక్ 1030, జరుపుల స్వాతి ఎస్.టి ర్యాంక్ 1852 సాధించినట్లు భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి తెలిపారు. మరో ఐదుగురు విద్యార్థినీలకు బానోతు భవ్య శ్రీ 696, శ్యామల శ్రీవన్య 1333, గుగులోతు అక్షయ 2149, మాలోతు రీతిక 2159, బానోతు సౌజన్య 2699 ప్రిపరేటరీ ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. గిరిజన గురుకుల ఉన్నతాధికారుల సూచనలు, భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్ నిరంతర పర్యవేక్షణ, గత ఆర్సిఓ కె. నాగార్జున రావు, ప్రస్తుత ఆర్సిఓ అరుణ కుమారి ప్రోత్సాహం, నిష్ణాతులైన అధ్యాపకుల తర్ఫీదు వలన పిల్లలు ఉన్నత స్థా యి ర్యాంకులు సాధించడానికి దోహద పడిందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వ్యాఖ్యానించారు. అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలను ఈ సందర్భంగా అభినందించారు.

## ఘనంగా బిజెపి యువ మోర్చా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి జన్మదిన వేడుకలు




**నమస్తే భారత్ జూన్ 2 తలకొండ పల్లి :**రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి జన్మదిన వేడుకలు వెల్ జాల్ గ్రామం లో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం పురస్కరించుకుని జిల్లా లోని వివిధ గ్రామాల లో ఆయన అభిమానులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లో పాల్గొని అభిమానుల మధ్య లో కేక్ కట్ చేసిన పల్లె తిరుపతి.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అద్యక్షుడు కల్వకోలు యాదగిరి. తిరుమణి రాఘవేందర్ గౌడ్. శ్రీశైలం గౌడ్. కల్వకోలు శ్రీశైలం.ప్రొద్దుటూరి రాజు. చంద్రయ్య. జంగయ్య. భీమయ్య. సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి భూ భారతి' రెవెన్యూ సదస్సులు

**సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**నమస్తే భారత్ జూన్ 2. తలకొండ పల్లి :**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు వీలుగా జూన్ 03 నుండి అన్ని మండలాలలో గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు.సోమవారం ఆర్డీఓలు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లా డుతూ ఇప్పటికే పైలెట్ ప్రాతిపాదికన జిల్లా లోని కొందుర్గు మండలంలో గల గ్రామాలలో రెవెన్యూ సదస్సులను జరిపి, క్షేత్రస్థాయి విచారణ నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదే తరహాలో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించాలని అన్నారు. జూన్ 03 నుండి 20 వ తేదీ లోపు రెవెన్యూ సదస్సులను విజయవంతంగా పూర్తి చేయాలని గడువు విధించారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకు సదస్సులు ప్రారంభం కావాలని, సాయంత్రం వరకు అందుబాటులో ఉంటూ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ రెవెన్యూ బృందాలు సకాలంలో గ్రామాలకు చేరుకోవాలని, సదస్సుల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని ఒకటి, రెండు రోజుల ముందే ఆ ప్రాంత రైతులు, ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే చోట తాగునీరు, సరిపడా కుర్చీలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్ ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులకు సహకరించేలా హెల్ప్ డెస్క్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా దరఖాస్తులు దాఖలు చేసేలా చూడాలని, రిజిస్టర్లలో సమగ్ర వివరాలను నమోదు చేస్తూ, పూర్తి డాటాను కంప్యూటర్ ఆన్లైన్ లోనూ పొందుపర్చాలని ఆదేశించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు.



ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని తెలిపారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు.ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అవకతవకలకు తావు కల్పిస్తే ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. సంబంధిత అధికారులు ఎవరైన కావాలని పొరపాట్ల చేస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను పరిరక్షించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి**

**నమస్తే భారత్ జూన్ 2 తలకొండ పల్లి :**రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డికి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర అభివృద్దే అమరులకు అసలైన నివాళి అని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆప్యాయంగా పలుకరిస్తూ, అమరవీరుల కుటుంబాలను సత్కరించారు.జిల్లా జీవన జ్యోతి మహిళ సమాఖ్యకు 80 కోట్ల 02 లక్షల, 89 వేల చెక్కును, మెప్మా ద్వారా జిల్లాలోని 385 మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాల పంపిణీ చెక్కును గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు అందజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పాఠశాలల నుండి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక



కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు మెమొంటోలు గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి అందజేశారు.తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు

అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్డీఓ సంగీత తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని



ముఖ్య అతిథి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్పూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు సంబంధించి స్టాల్స్ ను సందర్శించారు.

ఈ వేడుకల్లో రాష్ట్ర పట్టణ,ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, రాచకొండ పోలీస్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీత, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య**

**తేదీ, జూన్ 02, 2025-నమస్తే భరత్ నిర్మల్:-** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా చెర్మన్ పోలీసులు గౌరవ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ మాట్లాడుతూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్మల్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండేళ్లునిండాయని, ఈవిశిష్ట సందర్భంలో వేడుకలకు విచ్చేసిన జిల్లాప్రజలకు హృదయ పూర్వక శుభాభినందనలు తెలిపేరు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లపథకం వంటి పథకాల ద్వారా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం సహాయాన్ని అందిస్తోందని జిల్లా ప్రగతిని వివరించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఆతర్వాత విద్యారులకు బహుమతులను అందజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ సహకరంతో రైతులకు విత్తన ఉత్పత్తి కొరకు నాణ్యమైన ఫౌండేషన్ విత్తనాలను ఉచితంగా అందజేశారు.నిర్మల్ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను ఛైర్మెన్, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేకు కత్తిరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన చర్యలుచే పడుతున్నామని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో కళాజాత ప్రదర్శనల ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వయోవృద్ధుల సంక్షేమ




చట్టాలు, ఎస్సి, ఎస్టి అట్రాసిటి, బాలల చట్టాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.

జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా కళాశాలలు, విద్యాసంస్థలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు తనిఖీల వివరాలను వెల్లడించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు, పోలీసులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐ పి యస్

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :**...జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.... బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయాలి.
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జాతీయ జండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. తెలంగాణ ఎన్నో పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగింది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందు తుందని తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక రకాల వసతులు నీళ్లు, నిధులు, నియమకాలు, పోలీస్ శాఖలో నూతన వాహనాలతో పాటు, కొత్త పోలీస్ భవనలు సమకూ



ర్చుకోవడం జరుగుతుందని ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ పెరిగింది అని సాంకేతికంగా భారతదేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా ఎదిగిందని ఇవన్నీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమకూర్చుకోవడం జరిగింది. కావునా తెలంగాణ రాష్ట్రం ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారి అందరిని స్మరించుకుంటూ సెలబ్రేషన్స్ చేసుకోవడం జరుగుతుంది తెలిపారు. పోలీసులు వృత్తి దైవంగా భావించి పనిచేయాలని సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలి అన్నారు. అధికారులు మరియు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవల ను అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకరావాలని ఎస్పీ కోరారు. అనంతరం పోలీస్ అధికారులు సిబ్బందికి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు యం డి. రియాజ్ హూల్ హక్, సిఐ లు శివ శంకర్, సిఐ రమ్ లాల్, రాజేందర్ రెడ్డి, ఆర్ ఐ. నరసింహ, ఎస్ ఐ లు వెంకటేశ్వర్లు, శివ శంకర్, రమేష్, సునీత, డి పి ఓ, ఎస్ బి, ఐటీ కోర్, డిసి ఆర్ బి స్టాఫ్, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలి: రాజ్ కుమార్ రెడ్డి

**బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ 2/6/2025/**

**నమస్తే భారత్ నారాయణపేట జిల్లా మక్తల్:** రానున్న విద్యా సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణ పేటలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాల యం వద్ద ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్



రెడ్డి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. శాసనపల్లి రోడ్డు, నారాయణపేట పురవీధుల్లో తిరుగుతూ బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. బడీడు పిల్లలను పనుల్లో పెట్టుకోకుండా వ్యాపారస్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారిని బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ అవగాహన ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహనాయుడు, రుద్రారెడ్డి, ఎం.సంతోష్, శివరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్, నందుకుమార్, నాగురావు, అశోక్, శ్రీనివాస్, వెంకటరావు, నర్సింహులు, హరి కృష్ణ ప్రభూజీ, కరాటే మాస్టర్లు తిమ్మప్ప, అశోక్, అధిక సంఖ్యలో కరాటే విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# నిమ్మలగూడెంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**




**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** త్యాగధనులు అమరవీరులు సాధించి పెట్టిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సుజాతనగర్ మండలంలోని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క సుపరిపాలనలో విద్యారంగం అభివృద్ధి పథం లోకి పరుగులు తీస్తున్నదని ఇప్పుడు నూత నంగా అమ్మ ఆదర్శ పాఠశాలలను ప్రవేశపెట్టి ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల రూపకల్పనతో పాటు, ఉదయం పౌష్టికాహారం మధ్యాహ్నం భోజనం ఉచిత పుస్తకాలు ఉచిత యూనిఫామ్ లు అంతేకాకుండా ఆంగ్ల మాధ్య మంలో బోధన, వీటితోపాటు సుశిక్షితులైన అత్యు న్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే బోధన తదితర విషయాలలో కృత నిశ్చయంతో ప్రభుత్వ పనిచేస్తున్నదని తెలిపారు. ఘనం ఓగా జరిగిన ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ప్రధానో పాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శాంతకుమారి, సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్, పాఠశాల సిబ్బంది లావణ్య, రజిత, నరేష్, శంకర్, గ్రామ పెద్దలు బండి వెం కన్న, బండి రాములు ఉబ్బని వెంకట రా ము లు, పాలకుర్తి జోగారావు, సురేష్ ,
బండి రాం బా బు, రా హుల్, బరగడి మణి, బరగడి అ రుణ, స్నేహ, పుల్లమ్మ నాగలక్ష్మి, వెంకటమ్మ, అ లి వేలు, అంజమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాకేష్ కుటుంబాన్ని పరామర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్02:** సోమవారం షాద్ నగర్ పట్టణానికి చెందిన రాజ్ న్యూస్ ఛానల్ రిపోర్టర్ రాకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా పట్టణంలోని నెహ్రూ కాలనీలో నివాసం ఉంటున్న ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ రాకేష్ స్వగృహానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జర్నలిస్ట్ కేపీ, టిడబ్ల్యుజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, కాంగ్రెస్ పట్టణ నాయకులు చెంది తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి రాకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఇటీవల రాకేష్ తండ్రి సాయిరాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ ను ఓదార్చారు. చావు పుట్టుకలు సహజమని పేర్కొన్నారు. పెద్దలు చూపిన మార్గంలో నడుస్తూ ధైర్యంగా కుటుంబానికి



అండగా నిలవాలని రాకేష్ కు సూచించారు. ఈ సందర్భంగా సాయి రాజ్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

## మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు ప్రసాదన్న**

**నమస్తే భారత్: మణుగూరు :**
నేడున్న పరిస్థితులలో మహిళలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలకు వ్యతిరే కంగా జరిగే పోరాటాల్లో మహిళలు భాగస్వా ములు కావాలని అఖిలభారత కేత్ మద్దూర్ కిసాన్ సభ (ఏఐకేఎంకేఎస్) జాతీయ నాయ కులు ప్రసాదన్న పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరులో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ సంఘటన) జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమా వేశం కుంజ సోమక్క అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ప్రసాదన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ.. దేశంలో భూస్వామ్య, మనువాద, భావజాలంతోపాటు, సామ్రాజ్యవాద విష సంస్కృతిలో భాగంగా మానవ సంబంధాలు, విలువలు క్షీణించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి దుష్ప్రభావాలు కుటుంబ వ్యవస్థలపై తీవ్రంగా చూపుతు న్నాయని, అందువల్ల మహిళలను విలాస వస్తు వుగా చూస్తూ, అడుగడుగునా అవమానాలకు గురి చేస్తూ, అన్ని రకాలుగా దోపిడీకి గురి చేస్తు




న్నారని అన్నారు. తప్పుడు భావజాలాలకు లోను కాకుండా మహిళలు చైతన్యాన్ని పెంపొందించుకొని సమాజ పురోగమనములో ఎలక పాత్ర పోషించాలని ప్రసాదన్న పిలుపునిచ్చారు. ఈ నిర్మాణ జనరల్ బాడీ లో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కుంజ సోమక్క, తోలెం మమత మరో 19 మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం రెండు తీర్మానాలను ఆమోదించారు. తీర్మానాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి తోలెం మమత ప్రవేశపెట్టారు. ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. 1. గోదావరి వరద ముంపు బాధితులకు, ఇంటి స్థలం లేని పేదలకు ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వేనెంబర్ రెవెన్యూ భూమిని బయటికి తీసి ఇంటి స్థలాలు కేటా యించి, ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వా లని, 2. ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలు ఆ పాలి, ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూ ములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని తీర్మానం చేశారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించండి పర్యావరణాన్ని పరిరక్షించండి

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని**

**నమస్తే భారత్: పినపాక :**భావితరాల భవిష్యత్, పర్యావరణానికి హాని కలిగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, తక్కువ మందం కలిగిన సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లకు దూరంగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా ఆమె సిబ్బందితో కలిసి జానంపేట గ్రామ సమీపంలో గల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ ను తొలగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన కాటన్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. రీ సైక్లింగ్ చేసే అవకాశం



లేని ప్లాస్టిక్‌ను అతిగా వాడకం వల్ల భవిష్యత్‌లో పెను ప్రమాదమే ఎదురవుతుందన్నారు. ప్లాస్టిక్ వల్ల పశువులకు సైతం నష్టం జరుగుతుందన్నారు. అనంతరం ప్లాస్టిక్ నష్టాలు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ ఏడుకొండలు, రామదాస్, వెంకటమ్మ, సురేష్, ఎఫ్బిఓ లు పిచ్చయ్య, శ్యాం కుమార్, రాజేష్, రవీందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# భూభారతి గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**- తాసిల్దార్ గోపాలకృష్ణ**

**నమస్తే భారత్: పినపాక :**భూభారతి గ్రామసభలను అన్ని గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నామని , ఆ తేదీలను ఖరారు చేసినట్లుగా పినపాక తాసిల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. సోమవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు.భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం - 2025 అమలులో భాగంగా భూభారతి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల వారిగా ఈ సదస్సులు నిర్వహిస్తునట్లు తహసిల్దార్ తెలిపారు.భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపో



యినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా జూన్ 3వ తేదీ నుంచి 20 తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులు

**నమస్తే భారత్: మణుగూరు :**"పోరాటంలో మిన్న ఫలాలు అనుభవించడంలో సున్నా"
సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఆర్థిక సామాజిక స్థితిగతులపై నాయకులు ఆవేదన జూన్ రెండవ తేదీ సోమవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణుగూరు ఏరియా పివి కాలనీ మల్లారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మికులు తెలంగాణ తల్లి మెడలో పూలమాల వేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడారు నీళ్లు నిధులు నియామకాలు ప్రధాన లక్ష్యంగా దీర్ఘకాలం సాగిన తెలంగాణ పోరాటంలో అనేకమంది అమరులు అయ్యారని



వారి త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు నేటి వరకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని "యూస్ అండ్ త్రో వాడుకో వదిలేయ్" అన్న సూత్రాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుచేతనో పాలకులు కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపు సమస్యను క్రమబద్ధీకరణ సమస్యను పరిష్కరించలేదని ఆయన వాపోయారు. చిరు జీతాలతో కుటుంబ పాషణ ఎంతటి భారమైందో ఏ కాంటాక్ట్ కార్మికున్ని కదిలించినా కన్నీళ్లతో తమ కడుపులో కష్టాన్ని చెప్పుకుంటారని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికన్నా తమ బ్రతుకుల్లో వెలుగు నింపాలని ఆయన ఆకాంక్షించారు సందర్భంగా అందరికీ తెలంగాణ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి హతిరామ్, జి రమేష్, భోగి ఉపేంద్ర, వేముల మేరీ, రాంబాయి, నిర్మల, నాగేశ్వరరావు, నాగరాజు, మడకం మంగయ్య, బక్కయ్య, కారం భీమ్, గంట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

# కొడంగల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి**




**నమస్తే భారత్ / మద్దూరు ( జూన్ 02) :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల బీటి రోడ్డు పనులకు సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి కడ ఆఫీసర్ వెంకటరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. సోమవారం రోజు మద్దూరు నుండి వయా చిన్నారెడ్డిపల్లి మోమీనాపూర్ గ్రామం వరకు(9 కి.మీ) 30 కోట్లు, మద్దూరు నుండి ఖాజీపూర్ (7 కి.మీ) 23 కోట్లు మరియు భూనీడ్ నుండి ఇంజమూర్ (3 కి.మీ) వరకు 6 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్లుగా మారనున్నాయి.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు కొత్తగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ నియోజకవర్గం మరో నియోజకవర్గానికి ఆదర్శవంతంగా అభివృద్ధిలో ముందు ఉంచే విధంగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిములు, మహేందర్ రెడ్డి, గుళ్ల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

**సమావేశం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్ 02:**షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని ఆయా మండలాల్లో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన ప్రతిపాదిత అభివృద్ధి పనులపై నేడు రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.షాద్ నగర్ నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. టెండర్లు



పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు.మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, షాద్ నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీరామ్ రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**తడి పొడి చెత్త విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలి**
**పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదు**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**నమస్తే భరత్ , ప్రతినిధి)రాజేంద్రనగర్, జూన్ 02:** వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని మహిళా మండలి లో సోమవారం పురపాలక కమిషనర్ సుమన్ రావు తో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పురపాలక పరిధిలో సేవలు అందించిన పురపాలక ఉద్యోగ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. తదనంతరం ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో తడి పొడి చెత్త అవగాహన కార్యక్రమం నిర్వహించి మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ప్రజలు మహిళలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల దిశగా ముందడుగు వేసిందని ప్రజలకి మౌలిక సౌకర్యాల కల్పన దిశగా చర్యలు చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అందుతాయి అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి నెరవేరు స్తున్నారని భవిష్యత్తులో మరి న్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే దిశగా ఈ ప్రభుత్వం ముందడుగు వేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక మాజీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, దూడల వెంకటేష్, పార్టీ కార్యకర్తలు మహిళా సంఘాలు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 2
Issue No : 67
Tuesday,june,03,2025
మంగళవారం,
జూన్ 03, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తాం



**నమస్తే భారత్: మణుగూరు :**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అందుతాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.
సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణుగూరు కిన్నెరా కళ్యాణ్ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పినపాక మండలంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ గృహాలకు పట్టాలను అందజేశారు. పినపాక మండలం అమరారం గ్రామానికి చెందిన శీలం జ్యోతి, పోలబోయిన రమణ, కొట్టెం రజిత అనే మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, పినపాక మండలంలో గ్రామపంచాయతీ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సుధీర్ కుమార్, పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నమస్తే భారత్: పినపాక :**పినపాక మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, రాజకీయ పార్టీ కార్యాలయ వద్ద సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఏడిఏ తాతారావు, ఎంపీడీవో సునీల్ కుమార్, రక్షక బట కార్యాలయంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్ కుమార్, తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు రామనాథం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సతీష్ రెడ్డి వివిధ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీల మండల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా పాఠశాలల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు

## నియోజకవర్గ వ్యాప్తంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నమస్తే భారత్ / మద్దూరు ( కొడంగల్ ) జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి మరియు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ మహేష్ గౌడ్ మరియు ఇతర రెవెన్యూ ఉద్యోగులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు జండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. పిఎసిఎస్ చైర్మన్ నరసింహులు, మాజీ జెడ్ పి టి సి రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్, సి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, వీరేష్ గౌడ్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## ములుగు మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వక గా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**నమస్తే భరత్ ములుగుజి తేదీ 02/05/2025 సోమవారం :**ఈరోజు ములుగు మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్ గారిని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు జిల్లా లో కొత్త గా మొదటి మున్సిపాలిటీ కి మెరుగైన సేవలు చేసిన మంచి పేరు తేవాలి అని కోరారు

## అదనపు తరగతి గదుల కోసం మంత్రి కి వినతి



**నమస్తే భరత్ ములుగుజి తేదీ 02/05/2025 సోమవారం :**మేడారం పాఠశాల లో అదనపు తరగతి గదులు మరియు వంట షెడ్ కోసం ఈరోజు ములుగు క్యాంపు ఆఫీస్ లో పంచాయతీ రాజ్ మరియు గ్రామీనాభివృద్ధి మంత్రి సీతక్క గారిని మేడారం పూజారులు సిద్దబోయిన భోజరావు సిద్దబోయిన రమేష్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి పీరీల వెంకన్న సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

**గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన చెక్ పోస్టు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**




**తేదీ, 02, 06, 2025 నమస్తే భరత్ సోమవారం నిర్మల్ జిల్లా:** ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలోనీ సారంగాపూర్ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు అయిన రామ్ సింగ్ తండా వద్ద గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగింది. చెక్ పోస్ట్ లో గల సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.నిర్మల్ జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. 247 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు

# సింగరేణి కార్మిక సంక్షేమంపైనే ప్రధాన దృష్టి

**రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం**
**కంపెనీని ఉన్నత స్థాయిలో నిలిపేందుకు కృషి**
**కార్మికులు ఉద్యోగుల సహకారంతో లక్ష్యాలను అధిగమిస్తాం**
**సింగర్ని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం**

**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
సింగరేణి కార్మికుల సంక్షేమం పైన ప్రధాన దృష్ట్యాని ఆ తర్వాతే రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి లక్ష్మణ్ లక్ష్యం అని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం అన్నారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఉన్న సింగరేణి స్టేడియం గ్రౌండ్లో సింగరేణి కంపెనీ కార్పొరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ బలరాం ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆరు దశాబ్దాల పాటు కొనసాగిన అలుపు లేని పోరాటంలో తమ సర్వస్వం ధారపోసి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు మనందరి తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నట్లుగా పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు కూడా రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని తమ వంతు బాధ్యత నిర్వహించారని ఈ సందర్భంగా మన సింగరేణీయులకు కూడా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లుగా చెప్పారు.
29వ రాష్ట్రంగా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ అనేక రాష్ట్రాల కన్నా ముందు నిలబడుతోందని పేర్కొన్నారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణిని కూడా జాతీయస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి కంపెనీగా నిలపడం కోసం రాష్ట్ర ప్రభుత్వ దిశానిర్దేశంలో అనేక కొత్త ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శుభ సందర్భంగా మన సింగరేణి భవిష్యత్తు గురించి అభివృద్ధి గురించి మనం ఇప్పుడు ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్ల గురించి మన బాధ్యతల గురించి మీతో కొన్ని విషయాలు పంచుకోవాలని అనుకుంటున్నట్లుగా పేర్కొన్నారు.సింగరేణి సంస్థ ఆరు




జిల్లాల్లో 12 ఏరియాల్లో 39 గనుల్లో 41 వేల మంది కార్మికులతో ఏడాదికి సుమారు 700 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకి సరిపడ బొగ్గును అందిస్తున్నట్లుగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్తును అందించటంలో మన సింగరేణి పాత్ర ఎంతో ఉందన్నారు. మన రాష్ట్రానికే కాదు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న దాదాపు 20 పెద్ద విద్యుత్ సంస్థలకు మన బొగ్గు అందిస్తున్నట్లుగా తెలిపారు. అట్లాగే మరో రెండు వేల చిన్న పరిశ్రమలకు కూడా బొగ్గు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ విధంగా మన సంస్థ రాష్ట్ర సేవలో దేశ సేవలో తరిస్తూ సింగరేణి వస్తుందన్నారు. ఇది మనందరికీ ఎంతో గర్వకారణం అన్నారు.
136 సంవత్సరాలుగా బొగ్గు తవ్వుతూ వస్తున్నాం కాబట్టి సింగరేణికి లీజు కలిగి ఉన్న బొగ్గు బ్లాకుల్లో బొగ్గు నిల్వలు దాదాపుగా తగ్గిపోతున్నాయని తెలిపారు. ఇంకా 1,633 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే మిగిలి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎక్కడ బొగ్గు ఉన్నా అది సింగరేణిదేనని సింగరేణి తవ్వి తీయాల్సిందే అని అనుకునే వాళ్ళం కానీ ఇప్పుడు అలా వీలు కాదన్నారు. బొగ్గు పరిశ్రమలో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం వారు బొగ్గు ఉత్పత్తిని బాగా పెంచాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థలు కూడా బొగ్గు తవ్వే అవకాశం కల్పిస్తూ కొత్త చట్టాలను తీసుకురావడం జరిగిందని వివరించారు. దీని ప్రకారం దేశంలోని అన్ని బొగ్గు గనులను ఇకపై కేటాయింపు మార్గం ద్వారా గానీ వేలంపాట మార్గం ద్వారా గానీ మాత్రమే పొందే అవకాశం ఉందన్నారు. అది సింగరేణి అయినా కోల్ ఇండియా అయినా సరే కాబట్టి సింగరేణి సంస్థ కొత్త బొగ్గు బ్లాకుల కోసం ఇతరులతో పోటీ పడి సాధించుకోవాల్సిన పరిస్థితి నేడు ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సహకారంతో ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చొరవ సహకారంతో మనం కొత్త గనులు సాధించడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. లీజు ప్రాంతంలో ఐదు ఓపెన్ కాస్ట్ గనులు ఆరు భూగర్భగనుల కోసం ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది కొత్తగూడెంలో వీకే ఓపెన్ కాస్ట్ గని, ఇల్లందులో జేకే ఓపెన్ కాస్ట్, బెల్లంపల్లిలో గోలేటి ఓపెన్ కాస్టు, రామగుండంలో రామగుండం కోల్ మైన్ ప్రారంభించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఇవి కాక ఇతర రాష్ట్రాల్లో కూడా బొగ్గు బ్లాక్ లను కేటాయింపు ద్వారా గానీ లేదా వేలంపాటలో పాల్గొని గానీ సాధించాలని ప్రయత్నిస్తున్నట్లుగా తెలిపారు.దీనిలో భాగంగానే ఇటీవల మనం ఒడిశా రాష్ట్రంలో ఏడాదికి కోటి టన్నులు ఉత్పత్తి చేసే ఒక పెద్ద ఓపెన్ కాస్ట్ గనిని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి యొక్క చొరవ సహకారంతో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. 136 సంవత్సరాల చరిత్రలో ఇది ఒక చారిత్రక ఘట్టం అన్నారు. తొలిసారిగా మనం దేశంలోని ఇతర రాష్ట్రంలోకి అడుగు పెట్టామని తెలిపారు. ఇది ఒక ఆరంభం మాత్రమేనని ఇకపై ఇంకా ఇతర రాష్ట్రాలలో కూడా బొగ్గు బ్లాకులు ఇతర ఖనిజ గనులు సాధించ బోతున్నామని చెప్పారు. తద్వారా సింగరేణి సంస్థ జాతీయ స్థాయికి ఎదగబోతుందని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో కూడా మనతో పాటు బొగ్గు తీసే ప్రైవేటు ప్రభుత్వ సంస్థలు రంగంలోకి దిగాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థలతో పోలిస్తే ప్రైవేటు వాళ్ళు తక్కువ ఖర్చుతో బొగ్గును ఉత్పత్తి చేసి తక్కువ ధరకే బొగ్గు అమ్మే అవకాశం ఉందన్నారు. మనకన్నా తక్కువ ధరకు బొగ్గు అమ్మేవాళ్ళు దొరికేసరికి మన వినియోగదారులు ఇప్పుడు అటువైపు మొగ్గు చూపడం జరుగుతుందన్నారు. 40-50 ఏళ్ల నుంచి మనతో వ్యాపార బంధం ఉన్న వినియో గదారులు కూడా ఇప్పుడు బొగ్గు ధర విషయంలో మన నుంచి దూరం అవుతున్న బాధాకర పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారులు మన బొగ్గు కొనకపోతే మనం ఈ బొగ్గు ఉత్పత్తి చేసినా ఏమిటి ప్రయోజనం..? తక్కువ ధరకు బొగ్గు అమ్మాలంటే తక్కువ ఖర్చుతో మనం బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంటుందన్నారు. మరి అలా చేస్తున్నామా అంటే లేదన్నారు. మన సగటు బొగ్గు అమ్మకం ధర టన్నుకు దాదాపు 4,058 కానీ భూగర్భ గనుల్లో అయితే టన్నుకు 12,000 వేల రూపాయలు అంటే ఒక టన్ను బొగ్గు అమ్మితే మనకు వచ్చే నష్టం 8 వేల పైనే అన్నమాట అని తెలిపారు. పక్కనే ఉన్న కోల్ ఇండియా కంపెనీల కన్నా ఇతర కంపెనీల కన్నా మనం ఎక్కువ ధరకు బొగ్గు అమ్ముతున్నామని కనుక వినియోగదారులు మనకి దూరం అవుతున్నారని ఇది చాలా ప్రమాదకరం అన్నారు. మన వినియోగదారులు మనతోనే ఉండాలి అంటే కనీసం టన్నుకి వెయ్యి రూపాయల ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకోవాలని ఉత్పత్తి ఖర్చులు తగ్గించాలంటే ఏం చేయాలి..?మన పని విధానం పూర్తిగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. షిఫ్ట్ సమయం 8 గంటలు పూర్తిగా మనం పని చేయటమే కాకుండా మనం వాడే యంత్రాలతో కూడా పని చేయించాలన్నారు. అప్పుడే ఉత్పత్తి పెరుగుతుంది ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందని ఇది అందరూ గమనించాలన్నారు.
యంత్రాలతో పని చేయించాలని గైర్హాజరుని పని దొంగతనాన్ని అరికట్టాలని ఇవి చేసినప్పుడు మాత్రమే మనం వినియోగదారులకు తక్కువ ధరకు బొగ్గు అమ్మగలం మన వ్యాపారం కొనసాగించగలమని చైర్మన్ స్పష్టం చేశారు. అదే సమయంలో రక్షణకు నాణ్యతకు పెద్ద పీట వేయాలని రక్షణలేని ఉత్పత్తి వ్యర్థం రక్షణ తోనే ఉత్పత్తి సాధించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
బలరాం సూచించారు. అనంతరం ఉత్తమ కార్మికులను సన్మానించి బహు మతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో సింగరేణి డైరెక్టర్లు జీఎంలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం

**సీఎం రేవంత్ సర్కార్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు**
**అన్నదాతల అభివృద్ధికి నిరంతర కృషి**
**వ్యవసాయానికి పెట్టుబడి పెంచిన ఘనత సీఎం రేవంత్ కే దక్కుతుంది**
**ఆడబిడ్డలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా అడుగులు**
**యువత ఉపాధి కొరకు రుణ సదుపాయం**
**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**తరగతి మైదానంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు**
**సందడిగా సాంస్కృతిక కార్యక్రమాలు**

**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక సామాజిక పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించినట్లుగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ ప్రగతి మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండు ఏళ్ళు నిండాయని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు శుభాభినందనలు తెలుపు తున్నట్లుగా చెప్పారు. స్వరాష్ట్ర సాధన పోరా టంలో అసువులు బాసిన అమర వీరుల ందరికి ఘనంగా నివాళులు అర్పించామన్నారు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిము ్మతుందని పేర్కొన్నారు. రైతులకు రుణవిముక్తి...దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. 20,617 కోట్ల రూపాయల రుణ మాఫీ చేశామని రైతుకు పెట్టుబడి సాయం పెంచి రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోందన్నారు. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి



తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నామని చెప్పారు. సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు.భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతుందన్నారు.నిరుపేదలకు సన్నబియ్యం...పేదల ఆకలి తీర్చటంతోపాటు వారు ఆత్మ గౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు సన్న బియ్యం పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం కలుగుతుందని సంక్షేమంతోపాటు సామా జికన్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తుందన్నారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని పేర్కొన్నారు.
పారదర్శకంగా కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.
యువతకు ఉపాధి ఉద్యోగాలు...
ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలని వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ యువత ఉపాధి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నామని తెలిపారు.
రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని 58 పాఠశాలల నిర్మాణం చేపట్టినట్లుగా చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టినట్లుగా వివరించారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇతర శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలి: రాజ్ కుమార్ రెడ్డి

**బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :**రానున్న విద్యా సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేటలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. శాసనపల్లి రోడ్డు, నారాయణపేట పురవీధుల్లో తిరుగుతూ బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. బడీడు పిల్లలను పనుల్లో పెట్టుకోకుండా వ్యాపారస్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారిని బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ అవగాహన ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహనాయుడు, రుద్రారెడ్డి, ఎం.సంతోష్, శివరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్,




నందుకుమార్, నాగురావు, అశోక్, శ్రీనివాస్, వెంకటరావు, నర్సింహులు, హరికృష్ణ ప్రభూజీ, కరాటే మాస్టర్లు తిమ్మప్ప, అశోక్, అధిక సంఖ్యలో కరాటే విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# అందరు కొట్లాడితేనే తెలంగాణ సాధ్యమైంది

## - సీపీఐ బాచుపల్లి మండల సహాయ కార్యదర్శి ఆశీ.యాదయ్య





**నిజాంపేట్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద బాచుపల్లి మండల సహాయ కార్యదర్శి ఆశీ. యాదయ్య జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడదే నీళ్లు, నిధులు, నియామంకలు కానీ ఎక్కడ ఆ విధానం సహకారం కాలేదు అని అన్నారు. తెలంగాణ సాధనలో మేము అనేక పోరాటాలు నిర్వహించము. సకల జనుల సమ్మెలు, వంట వర్పులు ఇలా అనేక పోరాటాలు చేశాము. అని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం, ఇప్పుడు ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు ఎవ్వరు పట్టించుకోవడం లేదు అని వాపోయారు. తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మేకల బాలకృష్ణ, శ్యామ్, దుర్గయ్య, నర్సమ్మ, భాగ్యమ్మ,అమృత, కౌసల్య, యాదమ్మ, లక్ష్మి, రేణుక, పాల్గొన్నారు.

# స్వల్ప నష్టాల్లో ముగిసిన మార్కెట్లు.



వారంలో తొలిరోజు దేశీయ స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల ప్రభావం దేశీయ మార్కెట్లపై సైతం పడింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో మార్కెట్ భారీగా నష్టపోయినా.. ఆ తర్వాత స్వల్పంగా మెరుగపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,214.42 నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,654.26 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,474.26 పాయింట్లకు పెరిగింది. చివరకు 77.26 పాయింట్ల నష్టంతో 81,373.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 34.10 పాయింట్లు పతనమై.. 24,716.60 వద్ద స్థిరపడిందిప్రకటన..ట్రేడింగ్‌లో దాదాపు 2,065 షేర్లు లాభపడగా.. 1,903 షేర్లు పతనమయ్యాయి.అదానీ పోర్ట్స్, ఎం అండ్ ఎం, ఎటర్నల్, టాటా కన్స్యూమర్, పవర్ గ్రిడ్ కార్ప్ నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. హీరో మహీంద్రా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టాటా స్టీల్ తదితర సంస్థలు నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ ఒక్కొక్కటి 2 శాతం లాభపడ్డాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మెటల్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌కా ప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# త్వరలో ముగియనున్న ఉచిత ఆధార్

## అప్‌డేట్ గడువు.. అప్‌డేట్ చేసుకోండిలా





నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం .దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించేందుకు ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే పదేండ్ల క్రితం నాటి ఆధార్ కార్డుల్లోని వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి 2025 జూన్ 14 వరకు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఉడాయ్ ఇచ్చిన గడువు మరో పది రోజుల్లో ముగియనుంది. ఇప్పటికీ వివరాలు అప్‌డేట్ చేసుకోని వారు ఉడాయ్ అధికార వెబ్‌సైట్‌లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ సాయంతో లాగిన్ అయి వివరాలను ఉచితంగానే అప్‌డేట్ చేసుకోవచ్చు.ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోండిలా..పోర్టల్‌లో ఆధార్ నంబర్ ద్వారా లాగిన్ కావాలి. ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసిన అనంతరం డాక్యుమెంట్ అప్‌డేట్ ఆప్షన్‌ను క్లిక్ చేస్తే స్క్రీన్‌పై వివరాలు వస్తాయి. వాటిని పూర్తిగా పరిశీలించి సవరణ ఉంటే చేయాలి. లేదంటే ఉన్న వివరాలతోనే నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి. కిందికి స్క్రోలింగ్ చేస్తే వచ్చే ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే అప్‌డేట్ పూర్తయినట్లు ఫోన్ నెంబర్‌కు పద్నాలుగు అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్ వస్తుంది. దీని ద్వారా స్టేటస్ తెలుసుకోవచ్చు. ఇక గడువు ముగిసిన అనంతరం అప్‌డేట్‌తో పాటు ఫొటో, నివాసం, ఇతర మార్పులు, చేర్పులు చేసుకునేందుకు విధిగా రూ.50 చెల్లించాల్సి ఉంటుంది.

# రూ.2వేల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన..



రూ.2వేల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం కీలక ప్రకటన చేసింది. వెనక్కి తీసుకున్న రూ.2వేల నోట్ల ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వ్ బ్యాంక్‌కు చేరలేదని పేర్కొంది. ప్రస్తుతం రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్దే ఉన్నాయని పేర్కొంది. నోట్ల రద్దు తర్వాత రిజర్వ్ బ్యాంక్ 2016 నవంబర్ 8న రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బ్లాక్ మనీ, అవినీతి, నకిలీ కరెన్సీకి బ్రేకులు వేసేందుకు కేంద్ర నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. నోట్ల రద్దుతో వచ్చే కరెన్సీని కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం రూ.2వేల నోట్లను తీసుకువచ్చింది. మహాత్మా గాంధీ సిరీస్ నోట్లలో భాగంగా అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో నోట్లను విడుదల చేసింది.దేశ అవసరాలకు సరిపడా ఇతర డినామినేషన్‌ల కరెన్సీ నోట్లు అందుబాటులో ఉండటంతో ప్రభుత్వం రూ.2వేల నోట్లను 19 మే 2023న ఆర్‌బీఐ రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. వెనక్కి తీసుకున్న సమయంలో చెలామణిలో రూ.3.56లక్షల విలువ రూ.2వేల నోట్లు ఉన్నాయి. ఆ తర్వాత రూ.2000 నోట్లు మార్చుకునేందుకు ఆర్‌బీఐ అవకాశం కల్పించింది. బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం 2023 అక్టోబర్ 7 వరకు ఛాన్స్ ఇచ్చింది. అయితే, ఆర్‌బీఐ ఆఫీసుల్లో ఈ నోట్లను మార్చుకుని తమ అకౌంట్లల్లో డిపాజిట్ చేసుకునే అవకాశం ఇప్పటికీ అవకాశం ఉందని.. దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్‌బీఐ కేంద్ర కార్యాలయాల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉందని చెప్పింది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను రూ.2వేల నోట్లను పోస్టాఫీసుల్లోనూ మార్చుకోవచ్చని చెప్పింది.

# కొంచెం కొత్తగా ఆలోచిద్దాం




రోజులు మారిపోయాయి. ఒకప్పటితో పోల్చితే మదుపరులకు పెట్టుబడికున్న అవకాశాలూ పెరిగిపోయాయి. సంప్రదాయ పెట్టుబడుల స్థానంలో ఇప్పుడు హైటెక్ పెట్టుబడులు వస్తున్నాయి. నేటి తరం వీటిపై మరింతగా దృష్టి సారిస్తే గొప్ప ప్రయోజనాలనే అందుకోవచ్చు. మరి వాటిలో..ఏఐ ఆధారిత ఈటీఎఫ్‌లు ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల్లో పెట్టుబడుల ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్, ఆటోమేషన్ తదితర కాబట్టి ఏఐ ఫోకస్డ్ ఈటీఎఫ్‌లను ఎంచుకోవడం ఉత్తమమే.క్రిప్టో సిప్స్ బిట్‌కాయిన్ వంటి ప్రధాన క్రిప్టోకరెన్సీల్లో సిస్టమ్యాటిక్ మంత్లీ ఇన్వెస్ట్‌మెంట్స్ (సిప్).. యువతరానికి బాగా కలిసిరాగలవని మెజారిటీ నిపుణుల అంచనా. దీర్ఘకాలంలో సంపద సృష్టికీ ఇవి దోహదం చేయగలవు.గ్రీన్ బాండ్లు, డిజిటల్ గోల్డ్ రెన్యువబుల్ ఎనర్జీ, సస్టెయినబుల్ ప్రాజెక్టుల్లో ఫండింగ్ చేసే గ్రీన్ బాండ్లనూ మదుపరులు తమ పెట్టుబడులకు ఎంచుకోవచ్చు. అలాగే యూపీఐ యాప్స్ ద్వారా సూక్ష్మ పెట్టుబడులనూ అనుసరించవచ్చు. పీర్-టు-పీర్ లెండింగ్ సాధనాలనూ పరిశీలించవచ్చు.

# సెప్టెంబర్ 30 నుంచి మహిళల వరల్డ్ కప్.. పూర్తి షెడ్యూల్ ఇదే..!




ఐపీఎల్ మజాను ఆస్వాదిస్తున్న అభిమానులకు మరో గుడ్‌న్యూస్. మహిళల వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదలైంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ సెప్టెంబర్ 30న మొదలు కానుంది. ఇరుదేశాల్లో మెగా టోర్నీ జరిపేందుకు ఐసీసీ సన్నాహకాలు చేపట్టిన ఐసీసీ సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇరుదేశాల్లో ఐదు వేదికలపై 13వ ఎడిషన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఉంటాయని తెలిపింది.ఈసారి టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీ పడుతున్నాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు నువ్వా నేనా అన్నట్టు తలపడనున్నాయి. సెప్టెంబర్ 30న జరుగబోయే ఆరంభ పోరులో బంగ్లాదే శ్‌తో భారత జట్టు తలపడన ంది. తొలి సెమీ ఫైనల్ అక్టోబర్ 29న గువాహటి లేదా కొలంబోలో, రెండో సెమీస్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతాయి. రెండు రోజుల విరామం అనంత రం నవంబర్ 2 న జరుగబో యే ఫైనల్‌తో ఎవరో తేలిపోనుంద నిఐసీసీ చెప్పింది.

# ముగింపు వేడుకల్లో స్వరమాంత్రికుడు..

## 'ఆపరేషన్ సిందూర్'ను ప్రతిబింబించే గీతాలు.




ఐపీఎల్‌లో కొత్త ఛాంపియన్ అవతరించే సమయం వచ్చేసింది. తొలి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్‌ల మధ్య ఫైనల్ ఫైట్ జరుగనుంది. సో.. మంగళవారం నరేంద్ర మోడీ స్టేడియంలో రెండు జట్లు టైటిల్ కోసం సర్వ శక్తులు ఒడ్డడం ఖాయం. కాబట్టి.. మ్యాచ్ కంటే ముందు ముగింపు వేడుకల్ని( అట్టహాసంగా జరపాలని బీసీసీఐ, ఐపీఎల్ నిర్వాహకులు భావిస్తున్నారు. ఆనవాయితీ ప్రకారం సెలబ్రిటీ గాయకులను రప్పించి.. వాళ్లతో ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. ఈసారి బాలీవుడ్ సింగర్ శంకర్ మహదేవన్( క్లోజింగ్ సెరమొనీ కచేరీకి నేతృత్వం వహించనున్నాడు.ఐపీఎల్ ఫైనల్‌ను వీక్షించేందుకు భారత త్రివిధ దళాధిపతులు ఫైనల్‌కు విచ్చేయన్నారు. ఈ నేపథ్యంలో ముగింపు వేడుకల్లో 'ఆపరేషన్ సిందూర్' దేశ భక్తిని ప్రతిబింబించే పాటలకు ప్రాధాన్య ఇవ్వాలని బీసీసీఐ భావించింది. అందుకే.. స్వర మాంత్రికుడు శంకర్ మహదేవన్‌ను పురమాయించింది భారత బోర్డు. మంగళవారం ఆయన తన కుమారులు శివం మహదేవన్, సిద్ధార్థ్ మహదేవన్‌లతో కలిసి దేశభక్తి పాటలు ఆలపించనున్నాడు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన హెన్రిచ్ క్లాసెన్




దర్బన్: సౌతాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దక్షిణాఫ్రికా జట్టుకు వికెట్ కీపర్, బ్యాటర్‌గా అతను ఆడాడు. అయితే ఇటీవల ఏప్రిల్‌లో దక్షిణాఫ్రికా క్రికెట్.. అతన్ని సెంట్రల్ కాంట్రాక్టు నుంచి తప్పించింది. దీంతో అంతర్జాతీయ క్రికెట్ నుంచి దూరం కావాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. 2024 జనవరిలో అతను టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. దక్షిణాఫ్రికా తరపున నాలుగు టెస్టులు, 60 వన్డేలు, 58 టీ20 మ్యాచ్‌లు అతను ఆడాడు.అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించానని, ఇది తనకు విషాదకర దినమని క్లాసెన తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. ఈ నిర్ణయం తీసుకునేందుకు తనకు చాలా సమయం పట్టిందన్నాడు. తన కుటుంబం గురించి ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నాడు. టీ20 క్రికెట్‌లో క్లాసెన్ విధ్వంసకర బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే టీ20 కెరీర్‌ను పొడిగించాలని అతను నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్‌లో అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆడాడు. ఇక మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో సియాటెల్ ఆర్కాస్ తరపునఆడేందుకు అతను కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. ద హండ్రెడ్ టోర్నీలో అతను మాంచెస్టర్ ఒరిజినల్స్ తరపున ఆడనున్నాడు.

# వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన గ్లెన్ మ్యాక్స్‌వెల్




మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ .. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2015, 2019 సంవత్సరాల్లో వరల్డ్‌కప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టులో అతను సభ్యుడిగా ఉన్నాడు. తక్షణమే వన్డేల నుంచి వైదొలుగుతున్నట్లు అతను ఇవాళ ప్రకటించాడు. వన్డే క్రికెట్‌ను ఇక ఆడలేనన్నాడు. ఆస్ట్రేలియా తరపున అతను మొత్తం 149 వన్డేలు ఆడాడు. వన్డేలకు గుడ్‌బై చెప్పినా.. టీ20లకు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పాడు. వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాలన్న ఆసక్తిని కూడా అతను వెల్లడించాడు.మ్యాక్స్‌వెల్ వయసు 36 ఏళ్లు. అయితే అతను ఇంకా టెస్టు క్రికెట్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించ లేదు. ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో సెమీస్‌లో ఆసీస్ ఓడిన తర్వాత ఆ జట్టు ప్లేయర్ స్టీవన్ స్మిత్ వన్డేలకు వీడ్కోలు పలికారు. ఆ బాటలోనే మ్యాక్స్‌వెల్ అడుగులు వేశారు. ఫైనల్ వర్డ్ పోడ్‌కాస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను వన్డే రిటైర్మెంట్‌కు చెందిన ప్రకటన చేశారు. 2022లో తన కాలు విరిగిన తర్వాత సమస్య ఎక్కువైందని, ఇక తాజా చాంపియన్స్ ట్రోఫీలో ఆ సమస్య మళ్లీ పెరిగినట్లు చెప్పారు.వన్డేల్లో మ్యాక్స్‌వెల్ రికార్డు అద్భుతంగా ఉంది. 149 వన్డేల్లో అతను 3990 రన్స్ చేశాడు. బ్యాటింగ్ యావరేజ్ 33.81గా ఉన్నది. ఇక 47.32 సగటుతో అతను 77 వికెట్లు తీసుకున్నాడు.

# కార్లసన్‌పై గుకేశ్ స్టన్నింగ్ విక్టరీ.. వరల్డ్ నెంబర్ 1 అసహనం.




స్టావెంజర్: ప్రపంచ చాంపియన్ డీ గుకేశ్ నార్వే చెస్ టోర్నీలో స్టన్నింగ్ విక్టరీ కొట్టాడు. స్టావెంజర్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో .. వరల్డ్ నెంబర్ 1 మ్యాగ్నస్ కార్లసన్‌పై క్లాసికల్ గేమ్‌లో విజయం సాధించాడు. నార్వే చెస్ టోర్నీ ఆరవ రౌండ్‌లో గుకేశ్ ఆ విక్టరీ నమోదు చేశాడు. అయితే గేమ్ ముగిసిన తర్వాత కార్లసన్.. అసహనంతో బల్లను గట్టిగా గుద్దాడు. దీంతో చెస్ వుడెన్ పీస్‌లు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆ తర్వాత గుకేశ్ ఇష్టం లేనట్లుగా షేక్ హ్యాండ్ ఇచ్చాడు. తేరుకున్న కార్లసన్ మళ్లీ టేబుల్‌పై పావులను అమర్చే ప్రయత్నం చేశాడు.కార్లసన్ ఓటమిని ఎదుర్కోవడం చాలా అరుదైన అంశం. 100కు 99 సార్లు ఆ మ్యాచ్‌లో ఓడిపోయే అవకాశం ఉందని, కానీ లక్కీగా ఆ మ్యాచ్‌ను గెలిచినట్లు గుకేశ్ తెలిపాడు. గత ఏడాది డిసెంబర్‌లో వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ నిర్ణయాత్మక గేమ్‌లో చైనీస్ ప్లేయర్ డింగ్ లిరెన్‌పై గుకేశ్ ఇదే తరహాలో విక్టరీ కొట్టాడు.నార్వే గ్రాండ్‌మాస్టర్‌పై క్లాసికల్ గేమ్‌లో గుకేశ్ గెలవడం ఇదే మొదటిసారి. కార్లసన్‌పై విజయం సాధించిన రెండో భారతీయ ప్లేయర్‌గా 19 ఏళ్ల గుకేశ్ నిలిచాడు. గతంలో రమేశ్‌బాబు ప్రజ్ఞానంద చేతిలో ఆయన ఓటమి చవిచూశాడు.

# కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై కేసు నమోదు




టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కి చెందిన ఓ పబ్‌పై కేసు నమోదైంది. బెంగళూరుని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ లో స్మోకింగ్ జోన్ లేకపోవడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కబ్బన్ పార్క్ పోలీసులు రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు.కాగా, కోహ్లీకి చెందిన ఈ బప్‌పై కేసు నమోదు కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో పలు కారణాలతో అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి ఉండటంతో గతేడాది జులైలో కేసు బుక్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి భారీగా సౌండ్లు రావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కబ్బన్ పార్క్ పోలీసులు నగరంలోని రెస్టారెంట్లు, బార్లు, పబ్బులపై స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ క్రమంలో ఎమ్‌జీ రోడ్డులోని వన్ 8 కమ్యూన్, చర్చి స్ట్రీట్‌లోని ఎంపైర్ రెస్టారెంట్, బ్రిగేడ్ రోడ్డులోని పాంజియో బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించారు. దీంతో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అర్ధరాత్రి దాటినా తెరిచి ఉంచడంతో ఆయా రెస్టారెంట్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత గతేడాది డిసెంబర్‌లో కూడా ఈ పబ్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.

# వీరమల్లు ట్రైలర్ కోసం ఆత్రుత




పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అనేక వాయిదాల తర్వాత జూన్ 12న మూవీ రిలీజ్ చేస్తున్నారు. కానీ ఇంకా ప్రమోషన్లు స్టార్ట్ చేయలేదు. ట్రైలర్ విడుదల కోసం ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వస్తోంది. ఇంకా పది రోజులే ఉంది.. ఇంకెప్పుడు రిలీజ్ చేస్తారంటూ ఫ్యాన్స్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిర్మాత ఏఎం రత్నం ట్రైలర్ రిలీజ్ డేట్ మీద క్లారిటీ- ఇచ్చారు. ఫ్యాన్స్ ఆవేదన నాకు తెలుసు. వారు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. కానీ సెకండ్ హాఫ్ లో సీజీ వర్క్ చాలా పెండింగ్ ఉంది. ఆ పనులు స్పీడ్ గా సాగుతున్నాయి. అతి త్వరలోనే వాటిని కంప్లీట్ చేసి రిలీజ్ చేస్తాం అన్నారు ఆ పనులన్నింటినీ దృష్టిలో పెట్టుకునే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించాం. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు టైమ్ పడుతుంది' అంటూ నిర్మాత చెప్పారు. చూస్తుంటే రెండు మూడు రోజుల్లో ట్రైలర్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. పవన్ కల్యాణ్ కూడా ప్రమోషన్లలో పాల్గొనేందుకు డేట్స్ కేటాయించాడంట. రెండు కీలక ఇంటర్వ్యూలు, మూడు భారీ ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమా కోసం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారని టాక్.

# ధీ మంచి టాలెంటెడ్ సింగర్

**● చిన్మయి పాజిటివ్ కితాబు**



స్టార్ సింగర్ చిన్మయి మీద కోలీవుడ్‌లో కొన్నేళ్ల నుంచి సింగింగ్ అవకాశాలు, డబ్బింగ్ ఆఫర్లు ఇవ్వొద్దని అక్కడ బ్యాన్ ఉంది. అయినా కూడా కొంత మంది మేకర్లు మాత్రం ఆమెతో పని చేస్తూనే ఉన్నారు. మరీ ముఖ్యంగా తెలుగులో అయితే ఆమెకు ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇక తాజాగా 'థగ్ లైఫ్' చిత్రంలోనూ చిన్మయి పాట పాడింది. ఆ పాటను తమిళంలో సింగర్ ధీ ఆలపించగా. తెలుగు, హిందీలో మాత్రం చిన్మయి పాడారు. అయితే థగ్ లైఫ్ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో, సింగర్ ధీ అందుబాటులో లేక పోవడంతో ఆ పాటను తమిళ్ లో చిన్మయి పాడారు. ఆ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో ఇంత మంచి వాయిస్‌ని ఇన్ని రోజులు ఎలా మిస్ అయ్యారు.. ఆమె మీదున్న బ్యాన్‌ను తీసేయండని నెటిజన్లు కామెంట్లు- చేస్తూ వచ్చారు.. అయితే తాజాగా దీని మీద చిన్మయి స్పందించింది.. 'సింగర్ ధీ అందుబాటులో లేకపోవడంతో నేను ఆ పాట పడాల్సి వచ్చింది. ఇంత రెస్పాన్స్ వస్తుందని అనుకోలేదు. కానీ నేను ఈ పాట పాడటం వల్ల మా ఇద్దరి మధ్య రెజ్లింగ్ అన్నట్టుగా పోటీ- పెట్టి చూస్తున్నారు, అలా పోల్చాల్సిన అవసరం లేదు. ఇది ఎంత మాత్రం పోటీ- కాదు. ఎందుకంటే సింగర్ ధీకి చాలా ప్రత్యేకమైన వాయిస్. ఆమెను ఎవ్వరూ ఇమిటేట్ చేయలేరు. ఆమె చాలా టాలెంటె-డ్. వయస్సులో కూడా చాలా చిన్నది. ముందు ముందు ఫ్యూచర్‌లో వంద మంది చిన్మయిల్ని, శ్రేయా ఘోషాల్ని బీట్ చేస్తుంది' అంటూ పొగిడేసింది చిన్మయి. ప్రజంట్ ఈ మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఖరీదైన వస్తువులకు నేను దూరం: మృణాల్



మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మాములుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడారు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్‌లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షల్లోనే ఉంటాయి. ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుందట.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం పాత్రలకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ దూసుకుపోతుంది. అయితే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్ని నా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పుకొచ్చింది. ఇద్దంతా నమ్మశక్యంగా లేదు కదా.. ఎందుకంటే ఈ మధ్య కాలంలో నార్మల్ పీపులే వేలకు వేల డ్రేస్‌లు వేసుకుంటున్నారు. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి.. 'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్ లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.

# రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై రచ్చ వద్దు

**- సోషల్ మీడియా ప్రచారాలపై నటుడు అలీ**



తెలుగు సినిమా పరిశ్రమలో సీనియర్ నటుడిగా, కామెడీ కింగ్‌గా పేరొందిన రాజేంద్ర ప్రసాద్ ఇటీవల దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకల్లో కమెడియన్ అలీపై అనుచిత వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజేంద్ర ప్రసాద్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఈ వివాదంపై కమెడియన్ అలీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు, రాజేంద్ర ప్రసాద్‌ను సమర్థిస్తూ మీడియాను ఉద్దేశించి కీలక సందేశం ఇచ్చారు. రాజేంద్ర ప్రసాద్ గారికి మాట తూలింది. సరదాగా అన్నారు, దీన్ని తీసుకుని మీడియా మిత్రులు వైరల్ చేస్తున్నారు. ఆయన మంచి ఆర్టిస్ట్, ఆయన దుఃఖంలో ఉన్నారు. ఇటీవలి కాలంలో ఆయనకు అమ్మ లాంటి కూతురు చనిపోయింది. అందుకోసం ఆయన కావాలని చెప్పింది కాదు. కావాలని ఈ విషయంలో రచ్చ చేయకండి, ఆయన పెద్దాయన అని అన్నారు. అలీ ఈ స్పందనలో రాజేంద్ర ప్రసాద్‌ను సమర్థిస్తూ, ఆయన వ్యాఖ్యలు సరదాగా చేసినవేనని, దాన్ని అతిగా పెద్దది చేయొద్దని మీడియాను కోరారు.

# నా వ్యాఖ్యలు వక్రీకరిస్తే చేసేదేమీ లేదు

**● నటుడు రాజేంద్ర ప్రసాద్**



సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ నటించిన తాజా చిత్రం 'షష్టిపూర్తి' 'లేడీస్ -టైలర్' విడుదలైన 38 ఏళ్ల తర్వాత ఆయన, అర్చన ప్రధాన పాత్రల్లో ఈ చిత్రంలో నటించారు. పవన్ ప్రభ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా ఈ టీమ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. అందులో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ సరదాగా ఉంటానని అన్నారు. ఇళయరాజా పుట్టినరోజు నాడు ఈ సినిమా సక్సెస్ మీట్ నిర్వహించడం నాకెంతో ఆనందంగా ఉంది. ఆయనకు నేనంటే ఎంతో అభిమానం, ప్రేమ. ఈ మధ్య కొన్ని కార్యక్రమాల్లో నేను మాట్లాడిన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. అది మీ సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. వాటిని తప్పుగా అర్థం చేసుకోవడం మీ ఖర్మ. నేనైతే ఇలానే ఎప్పుడూ సరదాగానే ఉంటాను. మీడియాను నా కుటుంబంగా భావిస్తాను. నన్ను మీరంతా అన్నయ్య అని పిలవడం నా అదృష్టం అన్నారు. ఈ మధ్య ఓ కార్యక్రమంలో నేను పరిచయం చేసిన హీరోయిన్, యాక్టర్ గురించి సరదాగా మాట్లాడాను. వాటిని తప్పుగా అనుకున్నారు. నేను ఇలానే ఉంటాను. ఎందుకంటే అన్నయ్యను కాబట్టి. పెళ్లిపుస్తకం నుంచి షష్టిపూర్తి వరకూ కెరీర్ సక్సెస్‌ఫుల్‌గా నడిచింది. మీ అందరూ ఈ సినిమాను అదరించినందుకు ధన్యవాదాలు. మనం నటించే సినిమాల్లో మనం కనిపించకూడదు.. పాత్రలే కనిపించాలి. నాతో వర్క్ చేసిన నటీనటులంతా నాతో సరదాగానే ఉంటారు. అందులో తప్పేం లేదు అని రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎన్నో భిన్నమైన పాత్రల్లో నటించే అవకాశం వచ్చింది. అది దేవుడిచ్చిన వరం. నిజ జీవితంలో సవాళ్లను ఎలా ఎదుర్కొంటామో.. సినిమాల్లోని పాత్రల్లో వచ్చే వాటిని కూడా ఎదుర్కోవాలి. అది ఆర్టిస్టుల బాధ్యత. షష్టిపూర్తిలో నా బాధ్యతను నిర్వర్తించాను. మీరంతా ఆదరించారు. ఇలాంటి పాత్రలే చివరి శ్వాస వరకూ చేయాలని కోరుకుంటాను. నాపై అభిమానం చూపుతున్న అందరికీ పాదాభివందనం అని తెలిపారు.

# మీ నెగెటివ్ ప్రచారం నా సినిమాను ఆపలేవు




**● నా అభిమానులంతా నా వెంటే ఉన్నారు**

**● నటుడు ధనుష్ ఆవేశ పూరతి స్పీచ్**

కుబేర'తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్ . ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం 'కుబేర'. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానాయికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో కుట్రలు చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్‌లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 సంవత్సరాలుగా నా వెంటే ఉంటు-న్నారు. మీరెంత నెగెటివి ప్రచారం చేసినా వీరంతా ఎప్పటికీ నాతోనే ఉంటారని ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అదరగొట్టారు. ఇక అభిమానులను ఉద్దేశిస్తూ సంతోషం ఎప్పుడూ మనలోనే ఉంటుందని దాన్ని బయట వెతుక్కోవద్దని సూచించారు.

# కాలానుగుణంగా నటులు మారాల్సిందే

**● నటి విద్యాబాలన్ అభిప్రాయం**



బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు- బెంగాలీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు.

Editor, Printed, Published and Owned by KANDADI MAHENDER REDDY, Flat No.101, USHODAYA TOWERS, IDA Jeedimetla, Quthbullapur Circle, Medchal Malkajgir District PIN : 500047 Phone : 94906 17666 , CHIEF EDITOR : CHINNABABU : 9490617567 RNI No. : Title-Code: - TELTEL12326